క్లుప్తంగా

బీజేపీ జిల్లా కార్యదర్శిగా కొండ హరీష్



హరీష్‌కు నియామకపత్రం ఇస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు భాగ్యరెడ్డి, శ్రీలతారెడ్డి

హుజూర్‌నగర్ : బీజేపీ జిల్లా కార్యదర్శిగా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కొండ హరీష్ నియమితులయ్యారు. ఈమేరకు శనివారం హుజూర్‌నగర్‌లో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, పార్టీ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డిలు ఆయనకు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ప్రభారీ ఈవీ రమేష్, బీజేపీ నాయకులు విజయ్ భాస్కర్‌రెడ్డి, గంగిపల్లి స్వామి, గుండెబోయిన వీరబాబు, పత్తిపాటి విజయ్, అంబళ్ల నరేష్, మస్తాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



పుల్లూరి శివాజీ (అధ్యక్షుడు)

మునగాల : మండలంలోని సీతానగరంలో శనివారం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు జిల్లేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పుల్లూరి శివాజీ, ఉపాధ్యక్షుడిగా నూరేపల్లి సురేష్, కార్యదర్శిగా పుల్లూరి రవి, ప్రధాన కార్యదర్శిగా సిరపంగి వినయ్, కోశాధికారిగా నూరేపల్లి వేణును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖఅధ్యక్షుడు వల్లపు సతీష్, సర్పంచ్ పుల్లూరి ఉపేందర్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు గోగుల లక్ష్మణ్, మండల ఇన్‌చార్జ్ సైదులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆయకట్టుకు పదిరోజులు సాగు నీరు ఇవ్వాలని వినతి

హుజూర్‌నగర్ : సాగర్ ఆయకట్టులో పొట్టదశలో ఉన్న వరి పొలాలు నీరు లేక ఎండిపోయేలా ఉన్నాయని, సాగు నీటిని విడుదల చేయాలని అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు కోరారు. ఈమేరకు శనివారం హుజూర్‌నగర్‌లో నీటిపారుదల ఈఈ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయకట్టు చివరి భూములకు పది రోజులైనా సాగు నీరు ఇస్తే పంటలు చేతికొస్తాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మేకల నాగేశ్వరరావు, కొప్పోజు సూర్యనారాయణ, దుగ్గి బ్రహ్మం, కంబాల శ్రీనివాస్, కాకి అజయ్, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, భిక్షనాయక్, శ్రీనివాస్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో 'జయ' విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థులతో పాఠశాల ప్రిన్సిపాల్

కోదాడ : రామచంద్రాపురంలోని రామానుజన్ గణిత అకాడమీ ఇటీవల నిర్వహించిన గణిత ఒలింపియాడ్‌లో కోదాడ జయ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి రెండవ లెవల్ పరీక్షకు ఎంపిక అయినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ చిలువేరు వేణు తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థులకు అభినందించి మాట్లాడారు. పాఠశాలకు చెందిన 6 నుంచి పదవ తరగతులకు చెందిన 20 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు.

ప్రభుత్వ కళాశాలకు ఫ్యాన్లు బహూకరణ



ఫ్యాన్లు అందజేస్తున్న సుంకర క్రాంతికుమార్

నేరేడుచర్ల : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ అధ్యక్షుడు సుంకరి క్రాంతికుమార్ శనివారం నాలుగు సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ అధ్యాపకుడు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ముడుంబై రామానుజాచార్యులు స్మృతి పట్ల అధ్యాపకులు సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మయ్య, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు భాస్కర్, రామకృష్ణ, నాగరాజు అధ్యాపకులు ఉన్నారు.

ఘనంగా సాయి మందిర 22వ వార్షికోత్సవం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరం 22వ వార్షికోత్సవం శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే పలువురు భక్తులు భక్తి గీతాలు ఆలపించారు. భజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత లేదు

- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



కోదాడరూరల్ : తొండపు సతీష్‌ను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కోదాడరూరల్ : కాంగ్రెస్ పాలనలో నిర్మించిన ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత సీఎం కేసీఆర్‌కు లేదని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కాపుగల్లుకు చెందిన టీడీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ సర్పంచ్ తొండపు సతీష్‌తో పాటు దాదాపుగా 2000 మంది ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కమీషన్లకు కక్కుర్తి పడి నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో నాలుగేళ్లకే మేడిగడ్డ ప్రాజెక్ట్ కుంగిపోయిందని విమర్శించారు. దాని సంగతి చెప్పకుండా నాగార్జునసాగర్ అక్కడ కాదు ఇంకా పైనే కట్టాలనే మాయమాటలు చెప్పాదన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో, కోదాడలో అవినీతి పాలన కొనసాగుతుందన్నారు. కోదాడలో గంజాయి వ్యాపారం చేసే ఓ నాయకుడు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీని నడిపిస్తున్నాడంటే వారి పాలన ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చని విమర్శించారు. పార్టీలో చేరిన వారిలో ఉన్నం హనుమంతరావు, కోపూరి శిరీషానర్సింహారావు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, కోదాడ మాజీ సర్పంచ్‌లు ఎర్నేని బాబు, పార సీతయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు మహబూబ్‌జానీ, బుర్రా సుధారాణిపుల్లారెడ్డి, వరప్రసాద్‌రెడ్డి, కేఎల్ఎన్‌ప్రసాద్‌గౌడ్ అల్తాఫ్‌హుస్సేన్, ఆరు మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మేళ్లచెరువు మండలం కందిబండకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు శనివారం ఎంపీ ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సీహెచ్.అచ్చయ్య, సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, వీరబాబురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, గంగరాజు, వీరస్వామి, శ్రీను, చంటి, బుచ్చయ్య తదితరులు ఉన్నారు. శుక్రవారం రాత్రి తిలక్‌నగర్‌కు చెందిన కొలవూడి దయాకర్, అనుచరులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తన్నీరు మల్లికార్జున్, గెల్లి రవి, శ్రీనివాస్, శివారెడ్డి, అరుణ్‌కుమార్, డీవీ, వెంకటేశ్వర్లు, గిరిబాబు, సంపత్, రాజానాయక్, వీరారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రలోభాలకు లొంగి మోసపోవద్దు

- బీఆర్ఎస్ పార్టీ కోదాడ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్



కోదాడరూరల్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మల్లయ్యయాదవ్, పక్కన శశిధర్‌రెడ్డి

కోదాడరూరల్ : ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెప్పే అభ్యర్థులను నమ్మవద్దని, కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రలోభాలకు లొంగి మోసపోవద్దని బీఆర్ఎస్ పార్టీ కోదాడ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం మండలంలోని బీక్యాతండా, రామలక్ష్మీపురం, గణపవరంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. మరోసారి మీబిడ్డగా ఆశీర్వదించి అధికారం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాల అమలు చేసేందుకు సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, సర్పంచ్‌లు అంబేద్కర్, పాముల మస్తాన్, పొట్టా శ్రీవిజయకిరణ్, బ్రహ్మం, బుచ్చమ్మ, వెంకట్‌రెడ్డి, శంకరశెట్టి కోటేశ్వరరావు, తుపాకుల భాస్కర్, గోపాల్‌కృష్ణ, రహీం తదితరులు ఉన్నారు.

రోశమ్మకు ఎమ్మెల్యే నివాళి

కోదాడరూరల్ : మండలంలోని తొగర్రాయి సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ తల్లి రోశమ్మ(85) ఆకస్మికంగా మృతి చెందింది. శనివారం ఆమె మృతదేహాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించి అండగా ఉంటానని భరోసా కల్పించారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, జొన్నలగడ్డ శ్రీనివాస్, అమరబోయిన శ్రీనివాస్, కోటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, వేలాద్రి, నాయకులు ఉన్నారు.

రోడ్డు విస్తరణలో అక్రమాలను అరికట్టాలి

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని జాన్‌పహాడ్ రోడ్డు విస్తరణలో అక్రమాలను అరికట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు కోరారు. శనివారం ఆయన జాన్‌పహాడ్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి మాట్లాడారు. రోడ్డును ఇరువైపులా 33 ఫీట్ల మేర విస్తరించాల్సి ఉండగా ఒక వైపు 33 ఫీట్లు, మరో వైపు 29 ఫీట్లు మాత్రమే విస్తరణ చేస్తున్నారని ఆరోపించారు. డ్రైయినేజీ నిర్మాణ పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నత్తనడకన నడుస్తున్నాయన్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్‌తో పాటు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ వాన పల్లయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, నాయకులు నర్సింహారావు, మరియమ్మ, తదితరులు ఉన్నారు.

బీసీలు ఏకం కావాలి

మునగాల : కోదాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా బీసీ వర్గానికి చెందిన బొల్లం మల్లయ్యయాదవ్ బరిలో ఉన్నందున బీసీలు ఏకమై అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం మండల కార్యదర్శి కోల ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో కోరారు. కోదాడలో మల్లయ్యయాదవ్‌కు బీఆర్ఎస్ టిక్కెట్ రావడంతో అగ్రకుల అహంకార శక్తులు ఏకమై ఓడగొట్టేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని, ఆ ప్రయత్నాలను బీసీ వర్గాలు ఓటుతో తిప్పి కొట్టాలన్నారు. కోదాడ నియోజకవర్గంలో బీసీలు ఏకమైతే అగ్రవర్ణాలకు చెందిన కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి తప్పదని పేర్కొన్నారు.

క్వింటాల్లో కొనుగోలుకు అంగీకారం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని క్వింటాలు లెక్కన కొనుగోలుకు రైస్ మిల్లర్లు అంగీకరించినట్లు ఆయకట్టు పరిరక్షణ కమిటీ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం హుజూర్‌నగర్‌లో రైస్ మిల్లర్లు, రైతు, ప్రజా సంఘాల నాయకుల కలిసి ధాన్యం కొనుగోలు విషయమై చర్చలు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కమీషన్‌దారులు కూడా ధాన్యాన్ని క్వింటాలు లెక్క కొనుగోలు చేసి రైతుల మీద భారం పడకుండా చూడాలన్నారు. గత పదేళ్లుగా సమస్యను సామరస్యంగా పరిష్కరించడానికి కృషి చేసిన పీసీసీ సభ్యుడు దొంగరి వెంకటేశ్వర్లుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మిల్లర్లు పి.నర్సింహారావు, జి.అప్పారావు, జి.ప్రభాకర్, సంఘాల నాయకులు సూర్యనారాయణ, అజయ్, బ్రహ్మం, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, విజయ్, వెంకటరెడ్డి, వీరారెడ్డి, రమేష్, భిక్షం, చందర్‌రావు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

హుజూర్‌నగర్ : దళితులపైన దాడులు, దౌర్జన్యాలను అరికట్టి సామాజిక న్యాయం అమలు జరపాలని కోరుతూ డిసెంబర్ 4 నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సామాజిక, ప్రజాసంఘాల నాయకులు కోరారు. శనివారం హుజూర్‌నగర్ ఆయా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రపతికి కోటి సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు,పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలి



చిలుకూరు : మహాసభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చిలుకూరు : హైదరాబాద్‌లో ఈ నెల 7న జరిగే మాదిగల విశ్వరూప మహాసభలో మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి కోటేష్ మాదిగ కోరారు. శనివారం చిలుకూరు, కొండాపురం గ్రామాల్లో మహాసభ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధించేంతవరకు ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ మల్లెపంగు సూరిబాబు నాయకులు రామారావు, ముఖేష్, రవి, సతీష్, గోపి, కనకయ్య, ప్రభాకర్, నరేష్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

11న మాదిగల విశ్వరూప మహాసభ

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : హైదరాబాద్‌లో ఈనెల 11న జరిగే మాదిగ, ఉప కులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె.అంజనేయులు కోరారు. శనివారం చింతలపాలెంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలకు సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాసభకు భారత ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్నట్లు చెప్పారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా బి.సురేష్, కోకన్వీనర్‌గా ఎ.నాగేశ్వరావులను ఎన్నుకున్నారు.

కార్యక్రమంలో సంఘాల నాయకులు ప్రసాద్, బాలచంద్ర, శ్రీను, నాగేశ్వరరావు, విశాఖ, వీరబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప సభ పోస్టర్ ఆవిష్కరణ

కోదాడరూరల్ : ఎస్సీ వర్గీకరణ సాధనకు హైదరాబాద్‌లో ఈ నెల 11న నిర్వహించ తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏపూరి రాజుమాదిగ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని దోరకుంటలో సభ పోస్టర్‌లను ఆవిష్కరించి మాట్లాడారు. చెన్నూరి సతీష్, చింత కార్తీక్, నారకట్ల శ్రీను, వీరబాబు, వెంకటరావు, బ్రహ్మం, భూపతి ఉన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

మునగాల : బీఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను తిరిగి రెండవసారి గెలిపించాలని బీఆర్ఎస్ మండల నాయకులు కోరారు. ఈమేరకు శనివారం మండల కేంద్రంలోని పలు వార్డుల్లో వారు ప్రచారం నిర్వహించి ఓటర్లను అభ్యర్థించారు. నాయకులు కందిబండ సత్యనారాయణ, చింతకాయల ఉపేందర్, బంగారు సత్యం, ఉడుం కృష్ణ, వల్లోజు నరసింహారావు, సైదా, ఎల్‌పీ.రామయ్య, నాగబాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశేషంగా నారసింహుని నిత్యకల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మి, చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని అర్చకులు శనివారం వేదమంత్రాలతో విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అర్చనలు, నిత్యహోమం, మూలవిరాట్‌మూర్తికి పంచామృతాభిషేకం, ఎదుర్కోళ్ల మహోత్సవం చేపట్టారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లను నూతన పట్టువస్త్రాలతో అలంకరించి కల్యాణతంతు మొదలుపెట్టారు. ముందుగా విష్వక్సేనునిపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, ఋత్విగ్వరణం, పంచగవ్యప్రాశన, మధుపర్కపూజ, మాంగల్యధారణ నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్రపుష్పాలతో మహానివేదన గావించారు. కాగా శుక్రవారం రాత్రికే ఆలయానికి చేరుకున్న తెలుగు రాష్ట్రాల భక్తులు తెల్లవారుజామున క్రిష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీస్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ. నవీన్, అర్చకులు, శ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణా చార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఫణిభూషణ మంగాచార్యులు, ఆంజనేయాచార్యులు, వంశీ, భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ పార్టీ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకుడు బాచిమంచి గిరిబాబు ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు, కార్యకరక్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచార కరపత్రం ఆవిష్కరణ

నడిగూడెం : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడలో కాంగ్రెస్ పార్టీదే గెలుపు అని ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్ అన్నారు. కోదాడ ఎమ్మెల్యేగా పద్మావతి, హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలవాలని శనివారం మండల కేంద్రంలోని పలు దేవాలయాలు, మసీదు, చర్చిలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, స్థానిక సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు గుండు శ్రీను, నాయకులు వందిరి వెంకటరెడ్డి, వేపూరి సుధీర్, బోళ్ల నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు



పట్టుబడిన మద్యం, నిందితులతో ఎక్సైజ్ అధికారులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ ఎక్సైజ్, డీటీఎఫ్ సూర్యాపేట, ఎన్‌ఫోర్స్‌మెంట్ నల్లగొండ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో 147 లిక్కర్ బాటిళ్లు స్వాధీనం చేసుకొని, సారా సరఫరా చేస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేసి 7 కేసులు నమోదు చేశారు. శనివారం హుజూర్‌నగర్ ఎక్సైజ్ కార్యాయలంలో సీఐ నాగార్జునరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన కాశాని అరవింద్ సారా తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని 10 లీటర్ల సారా, బైక్ స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడకు చెందిన గుగులోతు చిన్నా మేళ్లచెరువు నుంచి ఆంధ్రప్రదేశ్‌కు బైక్‌పై మద్యం తరలిస్తుండగా పోలీసులు అతడిని పట్టుకొని 120 లిక్కర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పాలకవీడు మండలం శూన్యపహాడ్‌తండాకు చెందిన సభావట్ శ్రీను, ధీరావత్ సోనియా, హుజూర్‌నగర్‌కు చెందిన అచ్చిబాబు నుంచి 60 బీర్లు, 27 లిక్కర్ బాటిళ్లు స్వాధీనం చేసుకుని వీరిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. పాలకవీడు మండలం కొత్తతండా శివారులో 800 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు సీఐ వివరించారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది, ఎస్ఐలు వెంకన్న, దివ్య, జగన్‌మోహన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు గ్లాసుల పంపిణీ

గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువులో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 80 మంది విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు తూముల రేణుక తన కూతురు లాస్య పుట్టినరోజు సందర్భంగా రూ.5వేలు విలువ గల రాగిజావా గ్లాసులను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు రావుల రాంబాబు, ఉపాధ్యాయులు సులువ శ్రీను, బాణోతు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- బీఆర్ఎస్ పార్టీ హుజూర్‌నగర్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి



నేరేడుచర్ల : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న పార్టీ అభ్యర్థి సైదిరెడ్డి

నేరేడుచర్ల : బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి సైదిరెడ్డి అన్నారు. శనివారం నేరేడుచర్లలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలో గత 20 ఏళ్లల్లో జరగని అభివృద్ధి నాలుగేళ్లల్లో చేసి చూపించామన్నారు. కొందరు నాయకులు ఎన్నికలు వచ్చినప్పుడే గ్రామాల్లోకి వచ్చి మాయమాటలు చెప్పి ఓట్లు అడుగుతున్నారని, వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ ప్రాంత బిడ్డగా ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రజల మధ్యలోనే ఉండి సమస్యలు పరిష్కరిస్తున్న సైదన్న కావాలా..? ఢిల్లీలో ఉండే ఉత్తమ్ కావాలా..? ప్రజలు ఆలోచించాలన్నారు. అనంతరం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఇస్లావత్ బాలాజీనాయక్ బీఆర్ఎస్‌లో చేరగా ఆయనకు పార్టీ కండువా కప్పి స్వాగతించారు. తదనంతరం జాన్‌పహాడ్ రోడ్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్‌లు దొండపాటి అప్పిరెడ్డి, వేములూరి రంగాచారి, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు బాషా, సరితసైదిరెడ్డి, లలిత, నాగవేణి, సాయి, నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్, సైదులు, రమేష్‌బాబు, మార్కెండేయ తదితరులు ఉన్నారు.

సైదిరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తాం

హుజూర్‌నగర్ : బీఆర్ఎస్ పార్టీ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి సైదిరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని పట్టణ హమాలీ వర్కర్స్ యూనియన్, ఫ్రూట్స్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజు రెండు నామినేషన్లు దాఖలు



నామినేషన్ పత్రాలు అందజేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి కోటిరెడ్డి

కోదాడ : అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి శనివారం ఇద్దరు ఇండిపెండెంట్లు తమ నామినేషన్లను దాఖలు చేశారు. కోదాడ మండలం రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన గంగిరెడ్డి కోటిరెడ్డి, హుజూర్‌నగర్‌కు చెందిన తండు ఉపేందర్‌లు నామినేషన్లను కోదాడ రిటర్నింగ్ అధికారి సూర్యానారాయణ ముందు దాఖలు చేశారు. దీంతో ఇప్పటివరకు దాఖలైన నామినేషన్ల సంఖ్య మూడుకు చేరింది.

రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం



మునగాల : పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి

- కాంగ్రెస్ పార్టీ కోదాడ అభ్యర్థి పద్మావతి

మునగాల : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ఆ పార్టీ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి అన్నారు. మండలంలోని కృష్ణానగర్ గ్రామపంచాయతీ పరిధిలోని 20 కుటుంబాలు పలు పార్టీల నుంచి శనివారం పద్మావతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం స్థానిక కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల కోటేశ్వరరావు, ఎంపీపీ ఎలక బిందు, ఉప్పుల జానకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపునకు కృషి చేయాలి

- బీజేపీ అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి

గరిడేపల్లి : అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్‌నగర్‌లో బీజేపీ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలోని బీజేపీ మండల బూత్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మోసపూరిత వాగ్దానాలతో కాలం వెళ్లదీస్తున్న మాయల పకీరు ప్రభుత్వాన్ని పాతాళంలో బొందపెడదామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రవికుమార్, అసెంబ్లీ ప్రభారి రమేష్, పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యారెడ్డి, ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అంబాల నరేష్, బాల వెంకటేశ్వర్లు, మేకల వెంకటేశ్వర్లు, నర్సింగ్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతం.. శిఖర ప్రతిష్ఠాపనోత్సవం



ప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి సైదిరెడ్డి- రజిత దంపతులు

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెంలో శ్రీసీతారామచంద్ర, లక్ష్మణ, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అంగరంగా వైభవంగా జరుగుతోంది. ఈ సందర్భంగా శనివారం జీవధ్వజ శిఖర ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, తదితర పూజా కార్యక్రమాలను వేద పండితులు భద్రయ్యశర్మ, రామయ్యశర్మ, ఉపేంద్రశర్మలు వేద మంత్రాలతో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి దంపతులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయ నిర్మాణ దాతలు కీత కోటయ్య, కనకమ్మ, కీత రామారావుజ్యోతి, కీత నాగేశ్వరరావుసునీత దంపతులు పూజలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, సర్పంచ్ కీత జ్యోతి రామారావు, గరిడేపల్లి ఎంపీటీసీ కడియం స్వప్నవెంకట్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

కోదాడలో గులాబీ జెండా ఎగురవేయాలి



సమావేశంలో బీఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్

కోదాడఅర్బన్ : సీఎం కేసీఆర్ కార్మికుల, కర్షకుల పక్షపాతి అని బీఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్ అన్నారు. శనివారం కోదాడలో బీఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో యూనియన్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయాం ఆధ్వర్యంలో నిర్వహించిన అసంఘటిత రంగాల కార్మికుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడలో కార్మికులు బీఆర్ఎస్ పార్టీకే ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాగా, బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు జానివియా, షేక్ బాబు, షేక్ బషీర్, జిలానీ, షమీన్, వెంకీ, షేక్ రఫీ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి



కొక్కిరేణిలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

మునగాల : భూమి, భుక్తి, ప్రజల విముక్తి కోసం సాగిన విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయ సాధనకు పోరాడాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధారావత్ రవి పిలుపునిచ్చారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని కొక్కిరేణిలో పార్టీ జెండాను వారు ఎగురవేసి మాట్లాడారు. ప్రజాధనాన్ని వృథా చేస్తూ కమీషన్లతో పాలన కొనసాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించాలన్నారు. కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ సీనియర్ నాయకులు సైదులు, వట్టిపు కోటయ్య, ఎల్లావుల శివ, భిక్షం, వీరయ్య, కరుణాకర్, అంజయ్య పాల్గొన్నారు.